# మల్లారెడ్డి కళాశాలకు అవార్డు

మేడ్చల్‌రూరల్: మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు బెస్ట్ అక్రిడేటెడ్ స్టూడెంట్ అవార్డు దక్కింది. ఒడిశాలోని భువనేశ్వర్‌లో కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎస్ఐ- 2020 కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాన్‌పాల్‌రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. తమ కళాశాలకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.




అవార్డు తీసుకుంటున్న ప్రిన్సిపాల్


సాక్షి
SAKSHI TELUGU DAILY
Tue, 21 January 2020
https://epaper.sakshi.com/c/48192361

# 'ఆలిండియా' కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్



బెనర్జీని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ జాన్‌పాల్

మేడ్చల్‌రూరల్: తమిళనాడులోని సత్యాంబ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి బెనర్జీ గోల్డ్ మెడల్ సాధించాడు. దీంతో ఇతను ఈ ఏడాది నవంబర్‌లో బ్రెజిల్ లో జరిగే ప్రపంచ స్థాయి పోటీలకు అర్హత పొందాడు. ఈ నేపథ్యంలో బెనర్జీని మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాన్‌పాల్ ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి
SAKSHI TELUGU DAILY
Wed, 22 January 2020
https://epaper.sakshi.com/c/48232156

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం




మాట్లాడుతున్న ఎంఆర్‌సీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌పాల్

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌పాల్ మాట్లాడుతూ కళాశాల ఉన్నతికి పూర్వ విద్యార్థులు పాత్ర పోషించాలన్నారు. 2005 బ్యాచ్ నుంచి కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 300 మంది వరకు సమ్మేళనంలో పాల్గొని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల కమిటీని ఏర్పాటు చేసుకొని, అధ్యక్షుడిగా వినోద్‌వర్మ, కార్యదర్శిగా శివను ఎన్నుకున్నారు.

# ఎంఆర్‌సీఈలో ఐఎస్‌టీఈ సదస్సు




ఐఎస్‌టీఈ కార్యదర్శి ఏవీఎస్‌ఎస్ కుమార్ గుప్తాను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌పాల్

మేడ్చల్ రూరల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలో మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ శనివారం ఐఎస్‌టీఈ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జేఎన్‌టీయూహెచ్ మెకానికల్ ప్రొఫెసర్, ఐఎస్‌టీఈ తెలంగాణ కార్యదర్శి డాక్టర్ ఏవీఎస్‌ఎస్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఐఎస్‌టీఈ సభ్యత్వం, ప్రాధాన్యత, దానివల్ల అధ్యాపకులు, విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. ఐఎస్‌టీఈ సభ్యులకు వివిధ ప్రోత్సాహకాలు ఉంటాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌పాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీరెడ్డి, డీన్ డాక్టర్ సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.